క్లుప్తంగా

మత్స్య సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

చిలుకూరు : మండలంలోని మాధవగూడెం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నికల అధికారి అంబేడ్కర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బుడిగె వీరయ్య, ఉపాధ్యక్షుడిగా ముల్కలపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శిగా బుడిగె సైదాబాబు, కార్యవర్గ సభ్యులుగా బుడిగె ఆదినారాయణ, ముల్కలపల్లి కోటయ్య, బుడిగె హరీష్, బుడిగె వెంకటేశ్వర్లు, ముల్కలపల్లి భిక్షం, ముల్కలపల్లి రమేష్‌ను ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులకు ఎన్నికల అధికారి నియామక పత్రాలు అందజేశారు.

సైదానాయక్‌కు సన్మానం



సైదానాయక్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు

గరిడేపల్లి : జ్యుడీషియల్ ఎంప్లాయీస్ యూనియన్ సూర్యాపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పానుగోతు సైదానాయక్‌ను సోమవారం మండలంలోని రేగులగడ్డతండాలో గల ఆయన నివాసంలో తోటి ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తండాలో స్థానికులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జంగం నాగరాజు, మాశెట్టి రాజు, సతీష్‌కుమార్, సీనియర్ నాయకులు కామళ్ల నూతన్, ఆదూరి అంజి, నోసిన గోపి, అంజయ్య తదితరులు ఉన్నారు.

హరితహారం చెట్లు నరికివేత



పోలేనిగూడెం రోడ్డులో నరికివేసిన చెట్లు

చిలుకూరు : మండల పరిధిలోని పోలేనిగూడెం రోడ్డులో పలువురు హరితహారం చెట్లను సోమవారం నరికివేశారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు ఏపుగా పెరగడంతో పంట పొలాలకు నీడ వస్తోందని, కరెంట్ వైర్లకు అడ్డు వస్తున్నాయని పలువురు చెట్లను నరికివేశారు. అసలు హరితహారం కింద చెట్లను నాటడం దేనికి నరికివేయడం దేనికని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

26న ఆత్మీయ సమ్మేళనం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని మఠంపల్లిలో ఈ నెల 26వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

శశిధర్‌రెడ్డి పరామర్శ



వీరకుమారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శశిధర్‌రెడ్డి, తదితరులు

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ దున్నా సుధాకర్ భార్య వీరకుమారి (28) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. దీంతో సోమవారం నిర్వహించిన సంతాప కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట స్థానిక జెడ్పీటీసీ బాణాల కవిత, బొలిశెట్టి నాగేందర్, దున్నా ప్రవీణ్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అన్నదానం



అన్నదానం చేస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం నడిగూడెం మండలం చెన్నకేశవపురం గ్రామానికి చెందిన కొత్త ఉపేందర్– సుధారాణి దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధులకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేసి దుస్తులు పంపిణీ చేశారు. ఆర్ఎంపీ వైద్యుడు అయిన ఉపేందర్ వృద్ధులకు, మానసిక వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు కొత్త రుత్విక, పూజ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

నాణ్యతకు తిలోదకాలు!



అవుట్ గేట్ వద్ద కంకర తేలిన సీసీ రోడ్డు

- కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో గుంతలమయంగా సీసీ రోడ్లు
- రెండు నెలల క్రితం వేసిన రోడ్డు మరీ అధ్వానంగా..
- ఇబ్బందుల్లో ప్రయాణికులు, డ్రైవర్లు



ఈ చిత్రం కోదాడలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఇన్‌గేట్ వద్ద ఉన్న సీసీ రోడ్డు. గతంలో గుంతలు ఏర్పడడంతో కొత్తగా సీసీ వేశారు. వేసిన ఏడాది నుంచే దీనిపై గుంతలు ఏర్పడడంతో తరచూ అధికారులు మరమ్మతులు చేస్తూ వస్తున్నారు. తాజాగా దీనిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి అధ్వానంగా మారడంతో బస్సులు వెళ్లకుండా ఇలా కుర్చీలు, రాళ్లను అడ్డుగా పెట్టారు.

కోదాడ: లక్షల రూపాయల ఖర్చుతో కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో నాణ్యత నగుబాటుకు గురవుతోంది. ప్రయాణికుల నుంచి పైసా..పైసా ముక్కుపిండి వసూలు చేస్తున్న అధికారులు ఆ డబ్బును కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో గతంలో వేసిన సీసీ రోడ్లు గుంతలమయంగా మారి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. నాలుగేళ్ల క్రితం ఎమ్మెల్యే నిధులతో వేసిన ఈ రోడ్డు నిర్మాణ సమయంలో ఆర్టీసీ అధికారులు పట్టించుకోలేదు. కాంట్రాక్టర్ ఇష్టానుసారం రోడ్డు వేసి వెళ్లి పోయాడు. ఇప్పుడు ఆ రోడ్డు అధ్వానంగా మారి ప్రయాణికులు, డ్రైవర్లు నానా ఇబ్బందులు పడుతున్నారు.

రెండు నెలలకే గుంతలా..!

సాధారణంగా మట్టితో కంకర రోడ్డు వేసినా సంవత్సరం వరకు గుంతలు పడవు. అలాంటిది.. కోదాడ ఆర్టీసీ బస్టాండ్ అవుట్‌గేట్ వద్ద ఉన్న పాత సీసీ రోడ్డుపై అక్కడక్కడా గుంతలు ఏర్పడ్డాయి. దీన్ని రెండు నెలల క్రితం తొలగించి ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణలోనే సీసీ రోడ్డు వేశారు. ఇక్కడ ఇసుక బదులు డస్ట్ వాడడంతో పాటు సిమెంట్ కనీస పరిమాణంలో కలపకపోవడంతో వేసిన రెండు నెలలకే మొత్తం కంకర లేచిపోతోంది. మట్టి రోడ్డు కన్నా అధ్వానంగా దుమ్ములేస్తోంది. వర్షాకాలం సీజన్ మొదలైతే ఈ రోడ్డు మొత్తం భారీ గుంతలు ఏర్పడడం ఖాయమనిపిస్తోంది. ఈ రోడ్డు విషయంలో ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డును పునర్నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్న డబ్బుతో సీసీ రోడ్డు వేసిన రెండు నెలలకే కంకర తేలడం ఆందోళన కలిగిస్తుంది. అధికారులు, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై దోచుకుంటున్నారు. ఈ రోడ్డు వ్యవహారంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. తిరిగి కొత్తగా రోడ్డు వేయించాలి.

– కొల్లు వెంకటేశ్వరరావు, సామాజిక కార్యకర్త, కోదాడ

సివిల్ విభాగం పర్యవేక్షించింది

కోదాడ ఆర్టీసీ బస్టాండ్‌లో జరిగిన రోడ్డు పనులను సివిల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో జరిగాయి. వారే పనులను పర్యవేక్షించారు. మేము కేవలం బస్టాండ్‌లో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తాం. పనులు మొత్తం వారి పర్యవేక్షణలో జరుగుతాయి. రోడ్డు విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్తాం.

– శ్రీహర్ష, డీఎం, కోదాడ బస్ డిపో

తాళ్లమల్కాపురం అభివృద్ధి ప్రదాత రామయ్య

- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



రామయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

గరిడేపల్లి : తాళ్లమల్కాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన వ్యక్తి రాతికింది రామయ్య అని ఎంపీ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామంలో మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు రాతికింది రామయ్య స్మారక భవనాన్ని ఆయన ప్రారంభించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం రామయ్య నిరంతరం కృషి చేశారన్నారు. రామయ్య నిజాయితీగా, నిస్వార్థపరుడిగా తన జీవితాన్ని సాగించారన్నారు. పార్టీ కార్యకర్తలు రామయ్యను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. తాను రామయ్య కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామాంజీగౌడ్, సీతారాంరెడ్డి, పైయిడిమర్రి రంగనాథ్, కటికం ఆశ రమేష్, బచ్చలకూరి కృష్ణ, వట్టికూటి బాబు, సైదులు, నరసయ్య, సాయి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్



మాట్లాడుతున్న ఎంపీ బడుగుల లింగయ్య

నేరేడుచర్ల : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2 నుంచి దశాబ్ది ఉత్సవాలను పల్లెల్లో ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందన్నారు. ఎన్నికల హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 56 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండిస్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచామన్నారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో ఇసుక రవాణాతో అవినీతి ఉండేదని, నేడు అవినీతికి తావులేదన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో గెలిచి జబ్బలు చరుచుకుంటుందని, కర్ణాటకకు తెలంగాణకు పోలికలేదన్నారు. కర్నాటకలో బీజేపీకి ప్రత్యామ్నాయం ఎవరూ లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు నూకలు చెల్లాయన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.3500 కోట్లతో ఎవరు చేయలేని అభివృద్ధి ఎమ్మెల్యే సైదిరెడ్డి చేశారన్నారు. తెలంగాణలో 1.40 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడం జరిగిందన్నారు. పరోక్షంగా 18 వేల ప్రైవేటు ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పీఏసీఎస్ చైర్మన్ అనంత్ శ్రీనివాస్, గ్రంథాలయ కమిటీ చైర్మన్ మార్కెండేయ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, వల్లంశట్ల రమేష్‌బాబు, చింతకుంట్ల సోమిరెడ్డి, లింగయ్య, జగతయ్య, బిందూజ, గురువయ్య, రాజేష్ తదితరులున్నారు.

ప్రజలపై గంగమ్మ ఆశీస్సులు ఉండాలి

పాలకవీడు : గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని యల్లాపురం గ్రామంలో నిర్వహించిన గంగమ్మ జాతరలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆయన వెంట నాయకులు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యరడ్ల సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, తీగల వెంకట్‌రెడ్డి, సతీష్, శేషురెడ్డి, భిక్షం, కోటిరెడ్డి, లక్ష్మారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీతోనే పేదలకు న్యాయం



పాలకవీడు : సుధాకర్‌రెడ్డిని అభినందిస్తున్న వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

గరిడేపల్లి : వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాల పేదలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని కోదండరాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా గలబోరు శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌టీపీ అధికారంలోకి వస్తే రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయన్నారు. రాజశేఖర్‌రెడ్డి కుమార్తె షర్మిల నాయకత్వంలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొణతం రామిరెడ్డి, మర్రి రవీందర్‌రెడ్డి, నాలుగు మీరా, నలబోలు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌టీపీతోనే రాజన్న రాజ్యం

పాలకవీడు : రాజన్న రాజ్యం రావాలంటే వైఎస్సార్ తెలంగాణ పార్టీని ఆదరించాలని, వైఎస్సార్‌టీపీతోనే రాజన్న రాజ్యం సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జిల్లేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ పాలకవీడు మండల అధ్యక్ష, యువజన విభాగం అధ్యక్షుడిని నియమించారు. మండల అధ్యక్షుడిగా బొత్తలపాలెంకు చెందిన భోగాల సుధాకర్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడిగా ఎస్‌కె.సాహిద్‌ను నియమించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాలపురంలో తాగునీటి కష్టాలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో ఒకటవ, 10వ వార్డు, ఎస్సీ కాలనీలో గత 15 రోజులుగా తాగునీరు రావడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వీధుల్లో బోర్, బావులు లేకపోవడంతో కనీస అవసరాలు తీర్చుకోవడానికి సమీపంలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నామన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం, సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి ఇబ్బందులు వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

కొనసాగుతున్న మెడికల్ క్యాంపు



నారాయణపురంలో రోగులకు వైద్యం చేస్తున్న వైద్య సిబ్బంది

చిలుకూరు : మండలంలోని నారాయణపురం ఎస్సీ కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు సోమవారం కొనసాగింది. ఈ నెల 15వ తేదీన సాక్షిలో ఇంటికిద్దరు చొప్పున జ్వరాల బారిన అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి వైద్యసిబ్బంది స్పందించి కాలనీలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. కాలనీలో ఇంటింటి ఫీవర్ సర్వే చేపట్టి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తున్నారు. ప్రస్తుతం జ్వరాలు తగ్గాయని, కాలనీవాసుల్లో కొంత మందికి కీళ్లు, కాళ్ల నొప్పులు ఉన్నాయని అవి కూడా తగ్గుతాయని తెలిపారు. మెడికల్ క్యాంప్‌ను సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, కార్యదర్శి సారికలు పరిశీలించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ నవ్య, సీహెచ్‌ఓ వినోద్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూములు కాపాడాలని వినతి

హుజూర్‌నగర్‌రూరల్ : దేవాలయ భూములను పరిరక్షించాలని వినియోగదారుల సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శి పందిరి యల్లారెడ్డి అన్నారు. ఈమేరకు సోమవారం పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీఓ వెంకారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన భూములను వ్యవసాయం కింద కౌలుకు తీసుకుని కొందరు వ్యక్తులు ఇటుక బట్టీల వ్యాపారులకు సబ్ లీజుకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎకరానికి రూ.4 వేలు మాత్రమే దేవాలయానికి కౌలు చెల్లిస్తున్నారని, కొందరు రైతులు సుమారు 20 ఎకరాలను కుంటలుగా మార్చి లక్షల రూపాయలకు అమ్మకాలు జరిపారన్నారు. ఈ అక్రమ దందా ఆలయ ఈఓ లక్ష్మణరావు కనుసన్నల్లో నడుస్తుందని ఆరోపించారు. ఆలయ భూములను కాపాడాల్సిన రెవెన్యూ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దేవాలయ భూములను అక్రమంగా అమ్మిన, సబ్ లీజులకు ఇచ్చిన విషయమై సమగ్ర విచారణ చేసి అక్రమాలకు పాల్పడిన కౌలు రైతులను, భూములు కొన్న వారిని, ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని దేవాలయ భూములను కాపాడాలని ఆయన కోరారు.

31న సత్రం నిర్మాణానికి భూమిపూజ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి మల్లన్న దేవాలయం వద్ద ఈనెల 31న నిత్య అన్నదాన సత్రం నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు కొమరవెల్లి మల్లన్న దేవాలయ ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ ఎం.దుర్గాప్రసాద్ పటేల్ తెలిపారు. సోమవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన మున్నూరు కాపు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వేయి గజాల స్థలంలో 60 కాటేజీలతో నిత్య అన్నదాన సత్రాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి జిల్లా నుంచి మున్నూరు కాపులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. అనంతరం కొమురవెల్లి మల్లికార్జున స్వామి నిత్య అన్నదాన సత్రం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు డి.శ్రీనివాస్, కేవీఎస్ మూర్తి, ఆర్.వెంకటేశ్వర్లు, కె.శేఖర్, కె.వెంకటేశ్వర్లు, ఆర్.మురళి ప్రసాద్, ఎ.రాము, ఎస్.నాగ సైదులు, టి.వెంకయ్య నాయుడు, అమృతరావు, ఆర్.రాము, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో 200 రోజులు పని కల్పించాలి



ఆకుపాములలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ములకలపల్లి రాములు

మునగాల : ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఆకుపాములలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని ఆయన సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పని దొరకకపోవడంతో వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీల వలసలు నివారించేందుకు ఉపాధి హామీలో పనిదినాలు పెంచాలని కోరారు. పెరిగిన ధరలతో పోల్చితే ప్రస్తుతం వస్తున్న కూలి సరిపోవడం లేదని కావున రోజుకు రూ.600 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేవలం రూ.50 నుంచి 100లోపు మాత్రమే కూలి గిట్టుబాటవుతుండటంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సామంపగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యుడు ఆరె.రామకృష్ణారెడ్డి, ఉపాధి హామీ మేట్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం



కోదాడ : పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష



నేరేడుచర్ల : 8వ వార్డులో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్లు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో పారిశుద్ధ్య సమస్య లేకుండా పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు అన్నారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని 8వ వార్డులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిద్దేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని, అందుకు ప్రజలందరు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులను డ్రెయినేజీలలో వేయవద్దన్నారు. ఆయన వెంట వార్డు ఆఫీసర్లు నజీర్, సైదులు, నగేష్, రాములు, స్థానికులు ప్రాన్సిస్, వెంకట్‌రెడ్డి, గోపాల్, తిరుపతమ్మ తదితరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి సూచించారు. సోమవారం మండల పరిధిలోని వేపలసింగారంలో వైద్య సిబ్బందితో కలిసి ఆమె ఇంటింటి ఫీవర్ సర్వే చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలోని వీధులను పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ మాట్లాడుతూ తాగి పడేసిన కొబ్బరి బోండాలు, పగిలిన కుండలు, పాత కూలర్లలో వర్షపు నీరు ఉంచితే దోమలు వృద్ధి చెంది చికెన్‌గున్యా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సావిత్రి, ఆశ కార్యకర్తలు అనిత, జ్యోతి,, మరియమ్మ, జాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు కృషి

కోదాడ : పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి మున్సిపాలిటీ చేస్తున్న కృషికి పట్టణవాసులు సహకరించాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష కోరారు. సోమవారం నయానగర్‌లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య పనులను ఆమె పరిశీలించి మాట్లాడారు. పట్టణంలో ఇంటింటికి తిరిగి చెత్త సేకరణకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రజలు కూడా తమ వంతు బాధ్యతగా మురుగు కాలువలలో, రోడ్ల మీద చెత్త వేయవద్దని, ఇంటి ముందు నాటిన చెట్లను సంరక్షించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, కౌన్సిలర్ లంకెల రమాదేవి, వనపర్తి లక్ష్మీనారాయణ, నిరంజన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

మఠంపల్లి : మండలంలోని ప్రతీ గ్రామ పంచాయతీని, ఆవాస గ్రామాలను మినీ పల్లె ప్రగతి పనులతో నూరుశాతం పరిశుభ్రంగా ఉంచాలని మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి అన్నారు. సోమవారం మండలంలోని మఠంపల్లి, కొత్తతండా, కాల్వపల్లితండా, అల్లీపురం గ్రామ పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్య పనులను పరిశీలించి మాట్లాడారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య పనులు, తాగునీరు, నర్సరీలు, పీపీవీలు అభివృద్ధి పథంలో ఉండాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దన్నారు. ఆమె వెంట ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

మోతె : మండల కేంద్రంతో పాటు రాఘవాపురం, రావిపహాడ్, అప్పన్నగూడెం గ్రామాల్లో ఉపాధి హామీ పనులను క్వాలిటీ కంట్రోల్ జిల్లా అధికారిని లలిత, ఏపీఓ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్‌లు సోమవారం పరిశీలించారు. మండల పరిధిలో రాఘవాపురంలో చెరువు పూడికతీత పనులను, రాఘవాపురంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులు, అంగన్‌వాడీ కేంద్రం, నర్సరీని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృత సర్ పథకంలో చెరువు కట్ట మరమ్మతులు, తూం మరమ్మతులతో పాటు పెండింగ్ పనులు చేపట్టాలన్నారు. సర్పంచ్ గుండాల గంగులు, ఏపీఓ మహేష్, పంచాయితీ కార్యదర్శి స్వప్న, టెక్నికల్ అసిస్టెంట్ రామయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, కూలీలు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం : వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి మల్లెల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం పింఛన్, బీమా సౌకర్యం కల్పించి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో ఆ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్న తమకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని సెక్యూరిటీ గార్డులు కోరారు. సోమవారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. సెక్యూరిటీ గార్డులుగా చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నామన్నారు. గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న తమను ప్రభుత్వం గుర్తించి పర్మినెంట్ చేయాలని కోరారు. సెక్యూరిటీ గార్డులు కె.అప్పయ్య, ఎస్‌కె లాల్ మహ్మద్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.రవీందర్, ఎం.వీరయ్య, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



అల్లీపురంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్

మఠంపల్లి : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు కేంద్రాలలో ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జెడ్పీటీసీ బానోతు జగన్ నాయక్, సర్పంచ్ కోలపూడి వెంకయ్య అన్నారు. సోమవారం మండలంలోని అల్లీపురంలో కంటి వెలుగు శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, ఎంపీడీఓ జానకిరాములు, ఎంపీఓ ఆంజనేయులు, ఉప సర్పంచ్ రాజీవ్, కార్యదర్శి నరేందర్‌రెడ్డి, వైద్యబృందం తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నాగుల్ మీరా

అనంతగిరి : యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా షేక్ నాగుల్‌మీరా నియమితులయ్యారు. టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి, టీపీసీసీ సెక్రటరీ చింతకుంట్ల లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు ముసుగు శ్రీనివాస్‌రెడ్డి సోమవారం మండల కేంద్రంలో నాగుల్ మీరాకు నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబునాయక్, సర్పంచ్ ముత్తినేని కోటేశ్వర్‌రావు, రామకోటయ్య, గద్దె రామారావు, సత్యానందం పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల్లో సత్తా చాటాలి

మఠంపల్లి : సూర్యాపేటలో జరుగుతున్న సీఎం కప్ -2023 క్రీడలలో మఠంపల్లి మండలానికి చెందిన యువకులు మన మండలం సత్తా చాటాలని తహసీల్దార్ సాయాగౌడ్, ఎంపీడీఓ జానకిరాములు కోరారు. సూర్యాపేటలో జరిగే క్రీడలకు మండలం నుంచి ఎంపికై వెళ్తున్న క్రీడాకారుల బస్సును సోమవారం స్థానికంగా వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు, ఏఓ దేవప్రసాద్, ఏఆర్ఓ భవన్, పీఈటీలు సీతారాంరెడ్డి, మైసయ్యగౌడ్, ముక్కంటి తదితరులున్నారు.

బీఎస్పీ అధ్యక్షుడిగా అభిలాష

మేళ్లచెరువు : బీఎస్పీ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన మేళ్లచెరువు అభిలాష నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దేశగాని సాంబశివగౌడ్ సమక్షంలో ఎన్నిక జరిగినట్లు ఆ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మంద రవి తెలిపారు. అంతకు ముందు బీఎస్పీలో చేరిన వారికి సాంబశివ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కన్వీనర్ మెండం రమణ, నాగుల్‌బీ, నాయకులు పాల్గొన్నారు.

మండల కమిటీ ఎన్నిక



కొండా ఉపేందర్

చిలుకూరు : బహుజన సమాజ్ పార్టీ చిలుకూరు మండల నూతన కార్యవర్గాన్ని ఆ పార్టీ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిలుకూరుకు చెందిన కొండా ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా ప్రసాద్(బేతవోలు), ప్రధాన కార్యదర్శిగా గద్దల వీరబాబు (కొండాపురం)లను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ కోదాడలో వచ్చే ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ముదిగొండ నాగయ్య, కందుకూరి శ్రీను, ముదిగొండ వెంకట్, వెంకన్న, మేరీ, రంజిత్ పాల్గొన్నారు.